జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం 2 జూలై 2025 పేజీలు : 10



## ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పార్టీ కమ్యూనిస్టు పార్టీనే




ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పార్టీ కమ్యూనిస్టు పార్టీనే అని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు.హుజూర్నగర్ నియోజకవర్గంలోని చింతలపాలెం మేళ్లచెరువు, గరిడేపల్లి,హుజూర్నగర్ మండలాల కమ్యూనిస్టు పార్టీ నాయకులు కార్యకర్తలకు ఒకరోజు రాజకీయ శిక్షణ తరగతులను మంగళవారం గరిడేపల్లి లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో యుద్ధ వాతావరణం నెలకొన్నదని అశాంతి, ఆందోళనలు,అలజడులు మొదలై వేల సంఖ్యల్లో యుద్దంలో ప్రజలు చనిపోతున్నారని,పెద్ద ఎత్తున ఆస్తులు కూడా ధ్వంసం కావడం జరుగుతుందనీ అన్నారు. ఇదంతా ప్రపంచం మీద ఆధిపత్యం చలాయించి సంపద మొత్తం కొల్లగొట్టి కొన్ని దేశాలు అనుభవించడం కోసమే యుద్ధాలు నడుస్తున్నాయన్నారు. యుద్ధాలు నడుస్తున్న దేశాలలో ప్రజలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రన్నారు.

## లక్ష్యసాధన కోసం కష్టపడి చదవాలి



విద్యార్థులు చిన్నతనంలోనే లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించడం కోసం కష్టపడి చదివి వారు అనుకున్న లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు . మంగళవారం తిరుమలగిరి మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలను జిల్లా ఎస్పీ నరసింహ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు చిన్నతనంలోనే కలెక్టర్ , డాక్టర్, సైంటిస్ట్, ఎస్పీ, టీచర్ కావాలా అనే లక్ష్యాలను పెట్టుకొని కష్టపడి చదివి ఆ లక్ష్యాలను సాధించాలని అన్నారు.

## నెల్లికల్ ఎత్తిపోతల పథకం పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలి



వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని నెల్లికల్ ఎత్తిపోతల పథకం పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రాజక్ట్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా, తిరుమలగిరి సాగర్ మండలం, నెల్లికల్ లో నిర్మిస్తున్న నెల్లికల్ ఎత్తిపోతల పథకం పంపు హౌస్, పైప్ లైన్ నిర్మాణ పనులను తనిఖీ చేశారు. వర్షం వల్ల పనులు ఆగిపోకుండా ముందే పూర్తి చేసే విధంగా ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు

## వైద్యులు...కనిపించే దేవుళ్ళు...!



# సిహెచ్‌సి వైద్యులకు రెడ్ క్రాస్ ఘన సన్మానం



నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్లను సన్మానిస్తున్న సొసైటీ సభ్యులు

**ఆలేరు, జూలై 1(ప్రజా జ్యోతి):** నేషనల్ డాక్టర్స్ డే పురస్కరించుకొని మంగళవారం ఆలేరు మండల రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆలేరు పట్టణంలోని సిహెచ్‌సి (సామాజిక ఆరోగ్య కేంద్రం) హాస్పటల్లో వైద్య సిబ్బందికి ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్పటల్ సూపరిండెంట్ మరియు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వప్న రాథోడ్‌ను రెడ్ క్రాస్ ప్రతినిధులు సన్మానించి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. వైద్య రంగంలో ఆమె అందిస్తున్న సేవలను ప్రశంసిస్తూ, ఆరోగ్య పరిరక్షణకు ఆమె చేస్తున్న కృషికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ బాధ్యులు మిట్టపల్లి విజయకుమార్, కృష్ణ, ఫర్ మహమ్మద్ గౌస్, సత్యనారాయణలు పాల్గొన్నారు. అదేవిధంగా, వైద్య సిబ్బందిలో డాక్టర్ సంతోష్, డాక్టర్ స్వప్న, లింగమూర్తి, ఆరోగ్య మిత్ర మొగులగాని కాటమయ్య, ఊర్మిళ, సమీనా, గణేష్ తదితరులు హాజరయ్యారు.

# బీజేపీ పార్టీ నీ విమర్శించే నైతిక విలువ బీర్ల ఐలయ్యకు లేదు



**ఆత్మకూర్ ఎం జూలై 1(ప్రజా జ్యోతి)** సోమవారం బిర్ల ఐలయ్య ఆలేరు ఎమ్మెల్యే మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కెసిఆర్ చెప్పిన వారికి ఇచ్చారని మాట్లాడుతున్నారు. ఐలయ్య గుర్తుంచుకో నీ సీఎం మీ పార్టీ అధ్యక్షుని అద్దెకు తెచ్చుకున్నారు గుట్టలో చైర్ పర్సన్ అద్దెకు తెచ్చుకున్నారు మీరు బిజెపి గురించి మాట్లాడడం సిగ్గుచేటు రామచంద్ర రావు గత 40 సంవత్సరాలు నుండి విద్యార్థి నాయకునిగా పార్టీలో కొనసాగుతున్నారు అనేకసార్లు ఎమర్జెన్సీ సమయంలో జైలు జీవితం గడిపారు సామాన్య కార్యకర్తను గుర్తించి పార్టీ అధ్యక్షులు నియమించింది ఈ వ్యక్తుల కోసం పనిచేయం జెండా కోసం జండా కింద పనిచేస్తాం రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన శుభసందర్భంగా రామచంద్ర రావు వారికి శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ జనతా యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి... రామచంద్ర రావు గాని బీజేపీ పార్టీని విమర్శించే నైతిక విలువ కూడా లేదని వారు హెచ్చరించారు..

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

హక్కుల సాధన కోసం కార్మికులు బలమైన పోరాటాలు చేయాలి

– సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి




**మిర్యాలగూడ, జులై 01,(ప్రజాజ్యోతి):** కార్మికుల సంక్షేమం కోసం ఈ నెల 9న చేపట్టనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. మంగళవారం స్థానిక మార్కండేయ ఫంక్షన్ హాల్లో సిఐటియూ నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సమస్యలను మోదీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అందరి కంటే ఎక్కువ కష్టపడి పని చేసే వారినీ మైన పేద కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులసంక్షేమాన్ని, చట్టాలను రద్దు చేసేందుకు కుట్ర చేస్తున్న దని ఆరోపించారు. కేంద్రం కొత్తగా 4 లేబర్ కోడులను తీసుకొచ్చి కార్మికుల వ్యవస్థను నిర్వీర్యం వస్తువులపై ధరల బాదుడు వేశారని ధ్వజ మెత్తారు. కొత్త చట్టాలు వలన కార్మికులకు కనీస వేతనం అందదని, శ్రమకు తగ్గవేతనం రాదని, కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతారన్నారు. కనీసం హక్కుల కోసం పోరాడే స్వేచ్ఛ ఉండదన్నారు. పారిశ్రామిక వాదులకు, కార్పొరేట్లకుఅనుకూలంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తూ పేదలను విస్మరిస్తున్నారని ఆరోపించారు . ప్రతి ఒక్కరికీ విద్య, వైద్యం ఉచితంగాఅందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటీయూ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల కోసం పని చేయాలని, పేదల సంక్షేమ కోసం కృషి చేయాలని కోరారు. 5న అన్ని మండల కేంద్రాల్లో మోటారు సైకిళ్ల ర్యాలీ నిర్వహించాలని, 9 వ తేదీ వరకు నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరై నిరసన తెలుపాలని కోరారు. పాలకులు అవలంబిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను ఉద్యమాల ద్వారా తిప్పికొట్టాలని కోరారు.4 లేబర్ కోడులను రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 9 న చేపట్టే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు తిరుపతి రామ్మూర్తి, టూ టౌన్ కార్యదర్శి భావండ్ల పాండు, సిపిఎం మండల కార్యదర్శి రవి నాయక్, సీఐటీయూ నాయకులు రొండి శ్రీనివాస్, దయానంద్, కేశవులు, బొందు పార్వతి, సైదులు, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో దున్న మృతి

విషాదంలో భాస్కర్ రెడ్డి

బ్రీడింగ్ కోసం కొన్న దున్న మృతితో ఆర్థికంగా కుంగిన రైతు



చనిపోయిన దున్నను మించి వేస్తున్న దృశ్యం

**ఆలేరు, జూలై 1(ప్రజా జ్యోతి):** ఆలేరు మండలం కొలనుపాకకు చెందిన కడు పేద రైతు పొరుపల్లి భాస్కర్ రెడ్డికి చెందిన దున్నపోతు మంగళవారం రోజున వ్యవసాయ బావి వద్ద విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందింది. వ్యవసాయ పనులతో పాటు బ్రీడింగ్ కోసం భారీ ఖర్చుతో కొనుగోలు చేసిన ఈ దున్న మృతితో భాస్కర్ రెడ్డి తీవ్రంగా విషాదంలో మునిగిపోయాడు. ఘటన జరిగిన వెంటనే విద్యుత్ శాఖ అధికారుల సమక్షంలో పశువైద్యుడు డా. పి. శ్రీనివాస్ విచారణ చేసి పంచనామా నిర్వహించారు. విద్యుత్ ప్రమాదం వల్లే దున్న మృతిచెందిందని తేల్చారు. పేద రైతు భాస్కర్ రెడ్డి ఈ ప్రమాదంతో తీవ్ర ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొంటున్నట్లు తెలియజేస్తూ, ప్రభుత్వ పరంగా నష్టపరిహారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం స్పందించి తగిన సాయాన్ని అందించాలని స్థానికులు కూడా కోరుతున్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్యులకు సన్మానం.




**చిట్యాల జూలై 01(ప్రజా జ్యోతి)**వీ చిట్యాల పట్టణంలో మంగళవారం నాడు డాక్టర్స్ డే సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని వైద్యులను శాలువాతో సత్కరించి మెమొంటో అందజేయడం జరిగింది. అనంతరం చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ గా పనిచేసి ఇటీవలనే ఉద్యోగ విరమణ చేసిన కోమటిరెడ్డి నరసింహారెడ్డిని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జనగాం రవీందర్ గౌడ్, జనరల్ సెక్రెటరీ రేగులగడ్డ నరసింహ గౌడ్,వాస రామ్మోహన్, పొన్నం లక్ష్మయ్య గౌడ్,పందిరి రమేష్,రంగా వెంకటేశ్వర్లు,అవినేని రమణయ్య,బుస్సా శ్రీనివాస్, కోనేటి ఎల్లయ్య,ఏర్పుల పరమేష్, గంగాపురం భాస్కర్ గౌడ్, నిమ్మనగోటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలి ...



**నడిగూడెం, జులై 01 ,ప్రజా జ్యోతి:** విద్యార్థులకు ఇంటర్ బోర్డు సరఫరా చేసిన ఉచిత పాఠ్యపుస్తకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని స్థానిక కేవీఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డి విజయ నాయక్ అన్నారు మంగళవారం కళాశాల ఆవరణలో విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరై మంచి మార్కులు సాధించాలన్నారు కార్యక్రమంలో అధ్యాపకులు జాన్ పాషా, శ్రీధర్, మహేష్ కృష్ణ ,వీరన్న ,ఈశ్వర్ నాగరాజు, మదర్ ,శ్రీనివాస్ రజిత తదితరులు పాల్గొన్నారు...

# వైద్యులు...కనిపించే దేవుళ్ళు...!





**కోవిడ్ లో తమ ప్రాణాలు పణంగా పెట్టి సేవలందించిన యోధులు**

**మిర్యాలగూడ లో పీజీ వైద్య కళాశాల,బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు కోసం అనుమతులు మంజూరు**

**200 పడకలతో ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి**

**- జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే బి ఎల్ ఆర్**

**పలువురు సీనియర్ వైద్యులకు ఘన సన్మానం**

**మిర్యాలగూడ,జూలై 01,(ప్రజాజ్యోతి):** ఆరోగ్య తెలంగాణ కోసం రాష్ట్ర ప్రభుత్వము చేస్తున్న కృషి లో వైద్యులు సిబ్బంది భాగస్వాములు కావాలనిమిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బి ఎల్ఆర్)అన్నారు.మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవం వేడుకలను ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పలువురు సీనియర్ ప్రభుత్వ ప్రైవేటు,వైద్యులను సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ తో కలిసి ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవానికి మెరుగైన వైద్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంద న్నారు.కనిపించే దేవుళ్లు గా వైద్యులను ప్రజలు నమ్ముతా రని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిస్వార్థ సేవలు అందించి పేదవారికి మెరుగైన వైద్యం అందేలా వైద్యులు కృషి చేయాలన్నారు.కోవిడ్ సమయంలో కనపడని శత్రువుతో యుద్ధం చేసి,తమ ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రజలకు వైద్య సేవలు అందించిన యోధులు వైద్యులని కొనియాడారు. మిర్యాలగూడనియోజకవర్గంలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల లో మెరుగైన వైద్యం పేదలకు అందేలా ప్రతి ఒక్కరు పనిచే యాలని కోరారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించే దుకు ఏరియా ఆసుపత్రిని అభివృద్ధి చేసే క్రమంలో వంద పడకలతో నిర్మిస్తున్న నూతన భవనాన్ని తాము అధికారం లోకి వచ్చిన తరువాత 200 పడకల ఆసుపత్రిగా పెంచి నిర్మాణం చేపడుతున్నామ న్నారు.నియోజకవర్గంలో పీజీ కళాశాల ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ పెద్దలను ఒప్పించి తెప్పించామన్నారు.బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు కు అనుమ తులు తీసుకు వచ్చామని త్వరలో ఏర్పాటు చేస్తామని తెలిపారు.వైద్యులకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాట్లాడుతూ జిల్లాలోనే మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. వైద్యులు సిబ్బంది అంకితభావంతో పనిచేస్తే మరింత సేవలు ప్రజలకు అందించే అవకాశం ఉందన్నారు. వైద్యులపై జరిగే దాడులను అడ్డుకునేందుకు పోలీస్ అధికారులతో మాట్లాడి తాము ఎప్పుడూ అండగా ఉంటామన్నారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ డాక్టర్లు మాట్లాడు తూమిర్యాలగూడ చరిత్రలోనే మొట్టమొదటిసారి డాక్టర్స్ డే ను నిర్వహించి ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులను సిబ్బందిని ఏకంచేసిన ఘనత ఎమ్మెల్యే బిఎల్ఆర్ దేనన్నారు. సీనియర్ వైద్యులను సన్మానిం చడం పట్ల అభినందనలు తెలుపుతూ ఎమ్మెల్యే బి ఎల్ ఆర్, సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ లను ఘనంగా సత్క రించారు.ఈ సందర్భంగా సీనియర్ వైద్యులు డాక్టర్ నాగేంద్ర బోక్రే, రాజు, కృష్ణ ప్రసాద్, ముప్ప రామారావు, పద్మనాభ రెడ్డి, శ్రీనివాసరాజు, అంజయ్య, అశోక్ రెడ్డి, గంగావర ప్రసాద్, మంజుల, శేఖర్ రెడ్డి, అశోక్ కుమార్, కేసా రవి, గీత వాణి, శ్రీనివాస్ సమరద్ లను సన్మానిం చారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ సతీష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్, నియోజకవర్గంలోని ప్రైవేట్, ప్రభుత్వ వైద్యులు సిబ్బంది, ఆశావర్కర్లు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఆలేరు పట్టణంలో ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

**వైద్యులు అనేక త్యాగాలతో ప్రజల ఆరోగ్య రక్షణలో ముందుంటారు**

**గంగదారి సుధీర్ కుమార్**

**వైద్యులను శాలువాతో సన్మానిస్తున్న సుధీర్ కుమార్**



**ఆలేరు, జూలై 1(ప్రజా జ్యోతి):** జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఆలేరు పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం ( సిహెచ్ సి )లో వైద్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ స్వప్న రాథోడ్, డాక్టర్లు రామకోటేశ్వరరావు, సంతోష్ తదితర వైద్యులను సామాజిక సేవా కార్యకర్త గంగదారి సుధీర్ కుమార్ సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గంగదారి సుధీర్ కుమార్ మాట్లాడుతూ, వైద్యులు తమ జీవితాలను పణంగా పెట్టి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఎప్పుడూ ముందుండే నిస్వార్థ సేవాకారులు అని అన్నారు. వారు ప్రజల ప్రాణాలను కాపాడడంలో ఎంతగానో శ్రమిస్తారని, అందుకే ఈరోజు వారి సేవలకు కృతజ్ఞత తెలియజేయడం మన బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య మిత్ర కాటమయ్య గౌడ్, సీనియర్ జర్నలిస్ట్ దూడల సాగర్ గౌడ్, ఆసుపత్రి సిబ్బంది గణేష్, ఊర్మిల, ప్రమీల, లక్ష్మారెడ్డి, జయమ్మ, అనిత, శ్రావణ్, మైల నాగరాజు, కొలనుపాక మాజీ వార్డు మెంబర్ పుప్పాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మదార్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు...



**ఆత్మకూర్ ఎం జూలై 1(ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్ మంగళవారం జన్మదిన సందర్భంగా వారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు... ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు తాజా మాజీ మండల సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు జన్నాయికోడె నగేష్ ఎద్దు వెంకన్న పచ్చిమట్ల మధు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిత్తర్ల అనిల్ తొండల అనిల్ ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు...

# విద్యార్థులకు స్టేషనరీ అందజేత

**చిట్యాల జూలై 01(ప్రజా జ్యోతి)**బీ చిట్యాల పట్టణంలో 2006-07 సంవత్సరం కి చెందిన పూర్వ విద్యార్థులు ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పెన్నులు,జామెంట్రీ బాక్స్ లు,పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయడం సంతోషంగా ఉందన్నారు ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసి పిల్లలను ఒక బంగారు భవిష్యత్తు కు పూర్వ విద్యార్థుల సహకారం అందించడం చాలా ఆనందదాయకం అని అన్నారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులకు ఎలాంటి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అంబటి సత్తయ్య, ఉపాధ్యాయులు బాదం బిక్షపతి,సుధకర్ రెడ్డి, శారద, హరిత, సతీష్, చైతన్య, వెంకటేశ్వర్లు, పుర్వ విద్యార్థులు చినపాక నాగరాజు, పాల రాకేష్, వంగాళ



మహేష్, జిట్టా శేఖర్, దమ్మలా నరేందర్, జడల మహేష్,కరే దేవేందర్, పాల శంకర్, తాజుద్దీన్, ఏర్పుల రాజు, అక్కేనపల్లి అనిల్, జిట్ట దశరథ, పెరుమాళ్ళ జ్యోతి, కోళ్ల అశ్విని, బోలుగిరి నిర్మమ్మ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# తుంగపహాడ్ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ను తక్షణమే సస్పెండ్ చేయాలి

సబ్ కలెక్టర్ కు వినతిపత్రం అందించిన ఎస్ఎఫ్ఐ నాయకులు

**మిర్యాలగూడ, జూలై 01,(ప్రజాజ్యోతి):** విద్యార్థులతో వెట్టిచాకిరి చేయించిన తుంగపహాడ్ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ను తక్షణమే సస్పెండ్ చేయాలంటూ డివిజన్ అధ్యక్షుడు మూడవత్ జగన్ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో ఉన్న చెట్లను నరికించి, పెద్ద పెద్ద మొద్దులను విద్యార్థులతో బలవంతంగా మోయించ చడం దుర్మార్గపు చర్య అన్నారు. పేద మధ్య తరగతి విద్యార్థులు బాగా చదువుకోవాలని ప్రభుత్వ పాఠశాలలో చేరితే విద్యార్థులతో వెట్టి చేయించడం ప్రిన్సిపాల్ కి అలవాటుగామారిందన్నారు.మొద్దులు జారీ విద్యార్థులపై పడితే బాధ్యత ఎవరిదని ప్రశ్నించారు. అదేవిధంగా గత ఏప్రిల్ నెలలో పాఠశాల అభివృద్ధి కోసం ప్రభుత్వం పిఎంసి నిధులు 13 లక్షల రూపా యలు కేటాయించిందని, కానీ ఎలాంటి అభివృద్ధి జరగకపోగా బూడిదలో పోసిన పన్నీరుగా మారిందన్నారు. పాఠశాల సమీపంలో ఉన్న డైరీ యాజమాన్యం పాఠశాల అభివృద్ధి కోసం పది లక్షల రూపాయల నిధులు ఇచ్చారని, ఆ డబ్బులు ఎటుపోయాయని ప్రశ్నించారు.ప్రిన్సిపాల్ ఇష్టారాజ్యంగావ్యవహరిస్తుండటం వలన



పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుందని ఆరోపించారు. ప్రిన్సిపల్ అవినీతి అక్రమాలపై, పిల్లలతో మొద్దులు మోయించిన వ్యవహారంపై ఉన్నతాధికారులు పూర్తి విచారణ జరిపి ప్రిన్సిపాల్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని కోరారు. ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న నాయక్, డివిజన్ కమిటీ సభ్యులు మణి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యసాధన కోసం కష్టపడి చదవాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**తుంగతుర్తి, జూలై 1,(ప్రజా జ్యోతి):** విద్యార్థులు చిన్నతనంలోనే లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించడం కోసం కష్టపడి చదివి వారు అనుకున్న లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు . మంగళవారం తిరుమలగిరి మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలను జిల్లా ఎస్పీ నరసింహ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు చిన్నతనంలోనే కలెక్టర్ , డాక్టర్, సైంటిస్ట్, ఎస్పీ, టీచర్ కావాలా అనే లక్ష్యాలను పెట్టుకొని కష్టపడి చదివి ఆ లక్ష్యాలను సాధించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులే మండల జిల్లా స్థాయిలో ప్రథమ ర్యాంకులు సాధించి ఉన్నత స్థాయిలో ఉండాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో చదువుకొని నేడు, నేను జిల్లా కలెక్టర్ మీ ముందున్నానన్నారు. బాగా చదివి ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు బహుమతులు ఇస్తానని తెలిపారు. అంతకుముందు ఈనెల 14న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సభ కోసం తిరుమలగిరి మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లోని పలు



ప్రాంతాలను సభ ప్రాంగణం కోసం స్థలాలను పరిశీలించారు. రాష్ట్రవ్యాప్తంగా నూతనంగా మంజూరైనటువంటి కొత్త రేషన్ కార్డులను తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండలం నుంచి ప్రారంభించనున్న సందర్భంగా సభా స్థలాన్ని పరిశీలించారు.ఆయన రాంబాబు, ఆర్డీవో వేణుమాధవ్ రావు, డిపిఓ ప్రసన్నకుమార్, సిఐ నాగేశ్వరరావు, తాహసిల్దార్ హరిప్రసాద్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ సునీత, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేయడం అభినందనీయం

**తుర్కపల్లి మండలం,జూలై 1 (ప్రజాజ్యోతి )** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేయడం అభినందనీయమని ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ఇటికాల పురుషోత్తం అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలోని ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జూపల్లి సంపత్ కుమార్ జ్ఞాపకార్థం విద్యార్థులకు నోట్స్ బుక్కులను కుటుంబ సభ్యులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జూపల్లి నరేష్, సురేష్, సూర్య, శేఖర్ రెడ్డి ,సాగర్ల పరమేష్, గజం మురళి, జింకల యల్లేష్, మాడిశెట్టి సురేందర్, బాల నరసింహ, బొత్త రాములు , సాప కిష్టయ్య, బీనారం కనకయ్య, అనుముల వెంకటరెడ్డి, జెల్ల వెంకటేష్ ,కుంభం వెంకటేష్, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, యువకులు,, విద్యార్థులు పాల్గొన్నారు



## మదార్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు...



**ఆత్మకూర్ ఎం జూలై 1(ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్ మంగళవారం జన్మదిన సందర్భంగా వారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు... ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు తాజా మాజీ మండల సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు జన్నాయికోడె నగేష్ ఎద్దు వెంకన్న పచ్చిమట్ల మధు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిత్తర్ల అనిల్ తొండల అనిల్ ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు...

## అంగన్వాడి, పంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలి

ఇంటి స్థలాలు ఇచ్చి పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు కట్టించాలి

హైదరాబాద్ చుట్టుప్రక్కల గుడిసెలు వేసుకున్న వారికి స్థలాలు ఇండ్లు ఇవ్వాలి


సీఎం రేవంత్ రెడ్డిని కోరిన సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



**సంస్థాన్ నారాయణపురం, జూలై 01, (ప్రజాజ్యోతి) :** అంగన్వాడి టీచర్లకు ఆయాలకు, గ్రామపంచాయతీ సిబ్బందికి వేతనాలు పెంచాలని సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. నూతనంగా ఎమ్మెల్సీ పదవిని చేపట్టిన తర్వాత మంగళవారం హైదరాబాదు జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో నెల్లికంటి సత్యం కలిశారు. నెల్లికంటి సత్యం వెంట సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యుడు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్సీగా అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నెల్లికంటి సత్యం కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రితో నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ప్రజల కోసం, గ్రామాలలో పనిచేస్తున్న అంగన్వాడి టీచర్లు ఆయాలకు, గ్రామపంచాయతీ సిబ్బందికి వేతనాలు పెంచాలని కోరారు. వారికి ఆరు నెలలకు ఒకసారి వస్తున్న వేతనాలను ప్రతినెలా సకాలంలో ఇవ్వాలని కోరారు. ఆర్టీసీ లో మళ్ళీ యూనియన్ల కు అవకాశం ఇవ్వాలన్నారు. హైదరాబాద్ చుట్టూ ఎన్నో ఏళ్లుగా గుడిసెలు వేసుకున్న పేదలందరికీ పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు కట్టించాలన్నారు. గ్రామాలలోనూ ఇంటి స్థలాలు లేని వారు అనేకమంది పేదలు ఉన్నారని, వారికి స్థలాలు సేకరించి ఇండ్లను నిర్మించి ఇవ్వాలని కోరారు. దీనికి స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఇది ప్రజా ప్రభుత్వమని ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఎల్లప్పుడూ తమ ప్రభుత్వం ముందు ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలు తన దృష్టికి మంత్రుల దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకురావాలని రేవంత్ రెడ్డి సిపిఐ నాయకులకు సూచించారు

# బీజెపి పార్టీని విమర్శించే స్థాయి బీర్ల ఐలయ్యకు లేదు

**తుర్కపల్లి మండలం, జులై 01 (ప్రజా జ్యోతి)** బీజెపి పార్టీని విమర్శించే స్థాయి ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు లేదని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రామ్ చందర్ రావు గత 40 సంవత్సరాలుగా బిజెపి పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి కష్ట కాలంలో పార్టీని నిలబెట్టుకుంటూ, నక్సలైట్లతో పోరాడి పార్టీని నిలబెట్టారని అన్నారు. ఎన్నో పదవులను బాధ్యతగా నిర్వర్తించారని, అడ్వకేట్ గా పార్టీకి, పార్టీ కార్యకర్తలకు అండగా ఉన్నారని అన్నారు. అలాంటి గొప్ప నాయకుని గురించి బీర్ల ఐలయ్య మాట్లాడడం సరికాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు దమ్ము లేక తెలుగుదేశం పార్టీ అధ్యక్షున్ని తీసుకొచ్చి కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుని చేసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు యాట పెంటయ్య,



జిల్లా కౌన్సిల్ మెంబర్ చాంద్ పాషా, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బొల్లు నరసింహ యాదవ్, జిల్లా గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి ఏడుమూల ఆంజనేయులు, బీజేవైఎం మండల నాయకులు ప్రవీణ్ పాల్గొన్నారు

# కబ్జా గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని పేదలకు పంచాలి

**తహసిల్దార్ కు వినతి చేసిన సిపిఐ నాయకులు**

**దామరచర్ల, జులై 01,(ప్రజాజ్యోతి):** మండలంలో కబ్జాకు గురైన ప్రభుత్వ ఫారెస్ట్ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని పేదలకు పంచాలంటూ సిపిఐ మండల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం తహసిల్దార్ జవహర్లాల్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దామరచర్ల మండలంలో వేలాది ఎకరాల ప్రభుత్వ ఫారెస్ట్ భూములు ఆక్రమణకు గురయ్యాయని, వాటిపై పూర్తిస్థాయి విచారణ జరిపి ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పేదలకు పంపిణీ చేయాలని, భూభారతిలో పట్టాదారుపాస్ పుస్తకాలు అందజేయాలని కోరారు. తరతరాలుగా ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్న పేద రైతులకు బేషరతుగా పట్టాలు అందజేయా లన్నారు. ఇదే అంశంపై గతంలో సిపిఐ చేసిన విజ్ఞప్తి మేరకు, రెండుసార్లు సర్వే నిర్వహించినప్పటికీ నేటికీ పట్టాలు



అందజేయకపోవటం అన్యాయం అన్నారు. ఇప్పటికైనా పేద రైతులకు వెంటనే పట్టాలు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి ధనావత్ శాంతి, గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధీరావత్ లింగ నాయక్, జమ్ముల పేరుపొంగు లక్ష్మయ్య, పోలేపల్లి సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిశీలన ప్రక్రియను ఆకస్మికంగా పరిశీలించిన కలెక్టర్

**నాగారం జులై 01 ప్రజా జ్యోతి.** మండలం పరిధి లోని లక్ష్మాపురం గ్రామం లో రెవెన్యూ అధికారులు జరుగుతున్న దరఖాస్తుల పరిశీలనను కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ ఆకస్మికంగా సందర్శించారు. రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఆర్జీ పరిశీలన ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు రెవెన్యూ అధికారుల వద్ద ఉన్న రెవెన్యూ రికార్డులను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తు చేసుకున్న రైతులు పరిశీలనకు వచ్చిన రెవెన్యూ అధికారులకు తమ పూర్తి సహకారం అందించాలని సమస్యకు సంబంధించిన ఆధారాలు దస్తావేజులు తప్పక అధికారులు చూపించాలని కలెక్టర్ పేర్కొన్నారు . లక్ష్మాపురం గ్రామంలోని రైతు పొదిల ప్రవీణ్ కుమార్ భూభారతి కార్యక్రమంలో భాగంగా జరిగిన రెవెన్యూ సదస్సులో చేసిన దరఖాస్తును పరిశీలనకు వచ్చిన నాగారం మండలం రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో దరఖాస్తులను పరిశీలించి దానికి సంబంధించిన భూ వివరాలు దస్తావేజులను పరిశీలించారు. గత ప్రభుత్వంలో ధరణి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న ఇంతవరకు పట్టా పుస్తకంలో ఎక్కలేదని తెలిపారు. గ్రామంలోని సర్వే నెంబర్ 63 లో 1:18 గుంటల భూమి పాసుపుస్తకం లో నమోదు కాలేదని దరఖాస్తు చేసుకున్న వెంటనే పరిశీలనకు అధికారులు వచ్చినందుకు రైతు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ



భూభారతిలో రైతులు పెట్టుకున్న ప్రతి అర్జీని తప్పక పరిశీలించాలని రైతులు రెవెన్యూ అధికారులకు పూర్తిగా సహకరించాలని తమ వద్ద ఉన్న ఆధారాలను దసరాలను అధికారులకు చూపించి వెంటనే సమస్యను పరిష్కరించుకునే విధంగా తోడ్పడాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వేణుమాధవ రావు తాసిల్దార్ హరి కిషోర్ శర్మ సీనియర్ అసిస్టెంట్ షఫీ మహమ్మద్ సర్వేయర్ సాయి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## శాంతినగర్ బస్సును పున ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్




**మిర్యాలగూడ, జులై 01,(ప్రజాజ్యోతి):** పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ లో మంగళ వారం పునరుద్ధరించిన మిర్యాలగూడ–శాంతినగర్ బస్సును ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ గత ప్రభుత్వ హాయంలో రాజగట్టు,నర్సాపురం, శాంతినగర్ వరకు ఆర్టీసీ బస్సు ట్రిప్పులను నడుపుతుండగా ఆ తర్వాత అర్ధాంతంగా నిలిపి వేశారన్నారు. అప్పటినుండి ఆయా గ్రామాల ప్రజలు సకాలంలో దూరప్రాంతాలకు వెళ్లేందుకు అనేక ఇబ్బందులు ఎదుర్కొనే వారన్నారు. వారి అవస్థలను గమనించి గతంలో నిలిపివేసిన మిర్యాలగూడ శాంతినగర్ బస్సు సర్వీసును పునరుద్ధరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయాగ్రామాల ప్రజలు ఎమ్మెల్యేను అభినందించ చారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకుడు ధనావత్ సిద్దు నాయక్, కిషన్ నాయక్,పోలగాని కోటయ్య, పెద్దులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనది

**ఉద్యోగ విరమణ పొందిన లక్ష్మీ నరసింహారావుకు ఘన సన్మానం**



**కోదాడ టౌన్,జూలై 1(ప్రజా జ్యోతి):** విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని పలువురు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలో తాడువాయి జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా ఉద్యోగ విరమణ పొందిన తుమూలూరి లక్ష్మీ నరసింహారావు ను పూర్వ ఉపాధ్యాయ సహచర బృందం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థులను ఉన్నత శిఖరాలకు తీర్చిదిద్దేందుకు లక్ష్మీ నరసింహారావు చేసిన కృషి అభినందనీయం అన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి విద్యారంగానికి ఆయన శక్తి వంచనా లేకుండా కృషి చేశారని ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు. అనంతరం వారిని శాలువా, మెమెంటో, పుష్ప గుచ్చాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్కే హుస్సేన్, దస్తగిరి, రిటైర్డ్ పిటి కేతిరెడ్డి రామిరెడ్డి, ఉపాధ్యాయులు సామినేని శ్రీనివాసరావు, అనంతరెడ్డి, సుధాకర్, రామకృష్ణ, నాగజ్యోతి, షైనాజ్, కనకమ్మ, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం లాంటిది

: నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం
-సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**నిడమనూరు, జూలై 01(ప్రజాజ్యోతి) :**నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జవీర్ రెడ్డి సహకారంతో నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేశారు.సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం అన్నారు. నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీరెడ్డి ఆదేశానుసారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంగళవారం నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం సిఎం రిలీఫ్ ఫండ్ నిరుపేధలకు వరం లాంటిదని లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మండలంలోని పలు గ్రామాలకు గ్రామానికి చెందిన 14మంది లబ్ధిదారులకు రూ.5లక్షల 88వేల రుపాయాలు లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు . అదేవిధంగా అనారోగ్యంతో బాధపడే వారికి ముఖ్యమంత్రి సహాయనిధి అనేది ఒక ఆపన్న హస్తం అని పేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని పేదవారు నాణ్యమైన వైద్యం పొంది వారికి అయినా ఖర్చుని ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా పొందొచ్చని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పిసిసి డెలికేటెడ్ ముంగి శివ మారయ్య యాదవ్, కొండా శ్రీనివాస్ రెడ్డి,కేశవ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సలహాదారులు మొల్క శ్రీనివాస్ రెడ్డి , ఐతగోని మధు, నిడమనూరు మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొంగరాల జానయ్య తదితరులు, పాల్గొన్నారు.

# నష్టాల ఊసేలేని ఆయిల్ పామ్ సాగు

ఆయిల్ పామ్ సాగుకు భారీ రాయితీలు
అంతర పంటలలో ఆదాయం ఎక్కువ
మార్కెట్ లో డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్ తోటలను సాగుచేయాలి
జిల్లా ఉద్యాన అధికారి నాగయ్య



**అనంతగిరి జూలై 1( ప్రజా జ్యోతి):** ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న అయిల్ పామ్ తోటలను సాగు చేసినట్లు అయితే రైతులు ఆర్థిక గా అభివృద్ధి చెందవచ్చు అని జిల్లా ఉద్యాన పట్టుపరిశ్రమ అధికారి తీగల నాగయ్య అన్నారు. మంగళవారం అనంతగిరి మండలం త్రిపురవరం రైతు వేదికలో ఆయిల్ పామ్ సాగు పైన నిర్వహించిన రైతు అవగాహనా సదస్సు లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మార్కెట్లో డిమాండ్ ఉన్న అయిల్ పామ్ తోటలను సాగు చేసి రైతులు ఆర్థిక గా అభివృద్ధి చెందవచ్చు అని తెలిపారు..ఆయిల్ పామ్ తోటనాటిన నాలుగో వ సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభమవుతుందని తెలిపారు.ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం బిందు సేద్యం, ఎరువులకి, అంతర పంటలకు రాయితీలు ఇస్తుందన్నారు ఎరువులు మరియు అంతర పంటల యాజమాన్యానికి ఒక ఎకరానికి రూపాయలు 4200/- చొప్పున మొదటి నాలుగు సంవత్సరాలు ప్రోత్సాహకం ఇవ్వబడునని గరిష్టంగా ఒక రైతుకు 12:50 ఎకరాల వరకు డ్రిప్పు రాయితీ వర్తిస్తుందని నమ్మకమైన నీటి వసతి గల రైతులు లాభదాయకమైన ఆయిల్ పామ్ పంటను సాగు చేసి, అధిక ఆదాయం పొందవచ్చునని తెలిపారు. ఒక ఎకరానికి దిగుబడి పది టన్నుల వరకు వస్తుందని మొదటి నాలుగు సంవత్సరాల వరకు అంతర పంటలుగా ప్రస్తుతం మార్కెట్లో బాగా డిమాండ్ ఉన్న కూరగాయలను, వాణిజ్య పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు ఆయిల్ పామ్ తోటలు సాగు చేయాలనుకున్న ఆసక్తి గల రైతులు ఉద్యాన శాఖ అధికారులకు దరఖాస్తు చేయలని కోరారు ఈ కార్యక్రమంలో కోదాడ డివిజన్ ఉద్యాన అధికారిని పి అనిత,సాంకేతిక ఉద్యాన అధికారి ఎం మహేష్, పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ మేనేజర్ జె హరీష్, ఫీల్డ్ ఆఫీసర్ వెంకట్, ఏ ఈ ఓ అన్వేష్,క్షేత్ర సహాయకులు మటంపల్లి నరేష్, లక్ష్మణ్, లతోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# చండూరు సగర సంఘం నూతన కమిటీ ఎన్నిక



**చండూరు జూలై 1 (ప్రజా జ్యోతి)** నల్లగొండ జిల్లా చండూరు పట్టణ సగర సంఘం నూతన కార్యవర్గాన్ని నల్లగొండ జిల్లా సగర సంఘం ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది.. చండూరు పట్టణ సగర సంఘం అధ్యక్షుడిగా వడ్డేపల్లి భాస్కర్ సగర,ప్రధాన కార్యదర్శిగా కల్లెట్ల శంకరయ్య సగర,కోశాధికారిగా కల్లెట్ల శ్రీను సగర,ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో నల్లగొండ జిల్లా సగర సంగం అధ్యక్షుడు నేర్లకంటి రవికుమార్ సగర,తెలంగాణ రాష్ట్ర సగర సంఘం ఉపాధ్యక్షుడు కల్లెట్ల మారయ్య సగర,నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బలుగూరి కరుణాకర్ సగర, సగర సంఘం పెద్దలు కల్లెట్ల పెద్ద మారయ్య సగర, చండూరు పట్టణ మాజీ అధ్యక్షుడు గంట వెంకన్న సగర,నేర్లకంటి సుధాకర్ సగర, కొలుగురి రామకృష్ణ సగర,పెండెం వెంకటేష్ సగర,కల్లెట్ల వెంకన్న సగర,రాజు సగర,నాగరాజు సగర,శ్రీకాంత్ సగర,నర్సింహా సగర,తదితరులు పాల్గొని నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నాం

నాణ్యమైన విద్యను అందిస్తున్నాం
యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాధికారి సత్యనారాయణ



**సంస్థాన్ నారాయణపురం జూలై 01, (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ పాఠశాలల్లో ప్రజలకు కావలసిన అన్ని సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తున్నదని యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాధికారి సత్యనారాయణ అన్నారు. మంగళవారం సంస్థాన్ నారాయణపురం మండలంలోని గుజ్జ, మల్లారెడ్డిగూడెం, సేరిగూడెం, కంకణాలగూడెం గ్రామాలలోని ప్రాథమిక పాఠశాలలను డిఇఓ సత్యనారాయణ సందర్శించారు. తరగతి గదులలో విద్యార్థులతో మాట్లాడి పాఠాలు చెప్పారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని కోరారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదాల నివారణపై అవగాహన



**మిర్యాలగూడ రూరల్, జూలై 01,(ప్రజాజ్యోతి):** విద్యుత్ శాఖ భద్రత వారోత్సవాల సందర్భంగా మంగళవారం మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం లోని స్థానిక సబ్ స్టేషన్ ఆవరణలో విద్యుత్ ఉద్యోగులు కార్మికులకు ప్రమాదాల నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకోని ప్రతి ఒక్కరు విద్యుత్ పనులు చేసే సందర్భంలో అనుసరించాల్సిన జాగ్రత్తలు, రక్షణ పై కూలంకషంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ రవికుమార్, ఏ ఈ అమర్ సింగ్, యయాతి రాజు, రాజేశ్వరరావు, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వర్గం ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలి

: సిఐటియు



**నాంపల్లి, జూలై ,01(ప్రజా జ్యోతి):**మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మండల పంచాయతీ అధికారి ఝాన్సీ ఎంపిఓ కి మండలం గ్రామ పంచాయతీ కార్మికులు జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మె నోటీస్ సమర్పించారు.ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ కార్మిక వర్గం ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు పిలుపునిచ్చినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# బీఆర్ఎస్ నాయకుడి భవన నిర్మాణం కూల్చివేత

నాపై మునుగోడు ఎమ్మెల్యే రాజకీయ కక్ష

బీసీ నాయకుడిపై రాజకీయంగా ఎదురుకోలేక దాడులు

బీఆర్ఎస్ నాయకులపై అధికార పార్టీ ఆగడాలు

చండూర్ మాజీ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న



**చండూరు జులై 1 ( ప్రజా జ్యోతి):** చండూరు మున్సిపల్ కేంద్రంలో తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్నకు చెందిన నిర్మాణంలో ఉన్న భవనాన్ని మున్సిపల్ అధికారులు మంగళవారం ఉదయం కూల్చివేయటం స్థానికంగా సంచలనం సృష్టించింది. మున్సిపల్ కమిషనర్ ఎస్.మల్లేశం మాట్లాడుతూ భవనానికి అనుమతులు లేకపోవటం వల్లనే కూల్చివేశామని అన్నారు. భవన యజమాని హై కోర్టుకు, ఆర్డీఎం లో వేసిన పిటిషన్ కోర్టులు కొట్టి వేసాయని అందుకే కూల్చివేశామని అన్నారు. మున్సిపాలిటీలో మరో నిర్మాణానికి కూడా అనుమతులు లేవని కూల్చివేతకు అనుమతి రాగానే చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే మున్సిపాలిటీలో అనుమతులు లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మున్సిపల్ కేంద్రంలోని తనకు తాను లేని సమయంలో అక్రమంగా కూల్చి వేశారని మున్సిపల్ మాజీ కౌన్సిలర్ తోకల వెంకన్న ఆరోపించారు. మంగళవారం ఆయన మీడియతో మాట్లాడుతూ నేను బీసీ నాయకుడి కాబట్టే తన ఎదుగుదలను ఓర్వలేక ఎమ్మెల్యే కక్ష గట్టి తన భవనాన్ని కూల్చి వేశారన్నారు. తన పక్కనే ఎమ్మెల్యే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి గృహ నిర్మాణానికి అనుమతులు తెచ్చుకొని అక్రమంగా వ్యాపార సముదాయం నిర్మిస్తుంటే ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని ప్రశ్నించారు. ఇక్కడ రోడ్డును ఒక్కో వైపు 40 ఫీట్లకు అధికారులు నిర్ణయించగా తాను 43 ఫీట్ల దూరంలో భవనాన్ని నిర్మించానని, అయినప్పటికీ అధికారులు కూల్చి వేయటం నిబంధనలకు విరుద్ధం అన్నారు. చండూరులో నిర్మిస్తున్న రోడ్డు పూర్తిగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్నారని అంతటా ఒకే లాగా నిర్మించాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీ నాయకులకు కమీషన్లు ఇస్తే తక్కువ వెడల్పులో రోడ్డు నిర్మిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. తనకు జరిగిన అన్యాయాన్ని ప్రజలు గమనిస్తున్నారని న్యాయం కోసం కోర్టును సంప్రదించినట్లు తెలిపారు.

# వృత్తి పట్ల నిబద్ధత గల వ్యక్తి ఇస్మాయిల్

మానవ హక్కుల కమిషన్ చైర్మన్ షమీమ్ అక్తార్




**నల్గొండ జులై 01( ప్రజా జ్యోతి )** వృత్తి పట్ల నిబద్ధత గల వ్యక్తి ఎండి ఇస్మాయిల్ అని మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తార్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రవేట్ హెూటల్లో జరిగిన ఎండి ఇస్మాయిల్ పదవి విరమణ సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 42 సంవత్సరాలుగా ఉన్నతమైన అధ్యాపక వృత్తిలో ఉంటూ అంకితభావంతో పనిచేశారని కొనియాడారు. ఎంతోమంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దారని తెలిపారు. ఆయన విద్య వ్యవస్థకు అమూల్యమైన సేవలు అందించారని పేర్కొన్నారు. నార్కెట్పల్లి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా ఆయన పదవి విరమణ పొందడం హర్షనీయమని అన్నారు. పదవి విరమణ తర్వాత కూడా ఆయన విద్య వ్యవస్థ అభివృద్ధి కోసం సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. అనంతరం ఇస్మాయిల్ ను వారి సతీమణి ను గజమాలతో శాలువాలతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి దస్రు నాయక్, టీజీవో జిల్లా గౌరవ అధ్యక్షులు ఎండి ముజుముద్దీన్, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్ అధ్యాపకులు హాజరయ్యారు.

# ఎస్ ఆర్ డి జి స్కూల్లో పుస్తకాలు విక్రయిస్తున్న గది సీజ్

నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే పాఠశాలలపై కఠిన చర్యలు -ఎం ఇ ఓ



**మిర్యాలగూడ, జులై 01,(ప్రజాజ్యోతి):** మిర్యాలగూడ పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు విక్రయిస్తున్న ఎస్ఆర్ డిజి పాఠశాల లో మంగళవారం మండల విద్యాధికారి లావూరి బాలు నాయక్ తనిఖీలు నిర్వహించి, గదిని సీజ్ చేశారు. పాఠశాలలో పుస్తకాలు,బెల్టులు, టై ల పేరుతో విక్రయాలు జరుపుతూ విద్యార్థుల తల్లిదండ్రుల నుండి డబ్బులు దండుకుంటున్నారన్న సమాచారంతో పలు సంఘాల నాయకులు పాఠశాలకు వెళ్లి పరిశీలించారు. ఈ విషయంపై మండల విద్యాధికారి బాలునాయక్ కు సమాచారం అందించడంతో పాఠశాలకు చేరుకున్న ఆయన తనిఖీలు నిర్వహించి సుమారు 50 వేల విలువైన పుస్తకాలు స్టేషనరీ సామాగ్రి ఉన్న గదిని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలో పుస్తకాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పట్టణంలోని ప్రతి పాఠశాలను తనిఖీ చేసి చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో గాధగోని మహేష్ గౌడ్, ఫారూఖ్ తదితరులున్నారు.

## పేద ప్రజలకు ఆసరాగా సీఎం రిలీఫ్ ఫండ్



**హుజూర్ నగర్, జూలై 1 (ప్రజా జ్యోతి):** పేద ప్రజలకు ఆసరాగా సీఎం రిలీఫ్ ఫండ్ ఉపయోగపడుతుందని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో హుజూర్ నగర్ పట్టణంలోని రెండో వార్డ్ మల్లన్న నగర్ కు చెందిన లబ్ధిదారులు జక్కుల నవ్య, షేక్ హుస్సేన్ లకు 50వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంగళవారం హుజూర్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున రావు, ఉపాధ్యక్షులు కోడి ఉపేందర్ యాదవ్ చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా తన్నీరు మల్లికార్జున్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు ఆసరా అవుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా పేద ప్రజలందరికి న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జడ్పీ హైస్కూల్లో ఆకస్మిక తనిఖీలు: డీఈవో బిక్షపతి



**నాంపల్లి,జులై,01(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మధ్యాహ్నం భోజన పథకం మెనూ పరీక్షించారు. తరగతి గదిలో ఉపాధ్యాయుల బోధన తీరు, విద్యార్థుల హాజరు, పాఠశాల మౌలిక సదుపాయాలు, పాఠశాల ఉపాధ్యాయులనుద్దేశించి ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని మరియు గుణాత్మక విద్యా అందించాలని, ప్రతి ఉపాధ్యాయులు టీచింగ్ డైరీ రాయాలని బోధనోపకరణాలను ఉపయోగించి బోధన చేయాలని, పాఠ్య ప్రణాళికలను తయారు చేయాలని సూచించారు. విద్యార్థులందరికీ కనీస అభ్యసన సామర్థ్యాలు రావాలని మరియు బేస్ లైన్ టెస్ట్ కండక్ట్ చేసి వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. అదేవిదంగా మండలంలోని స్థానిక ప్రాథమిక పాఠశాలను, భవిత కేంద్రాన్ని సందర్శించారు. విద్యార్థులు కనీస అభ్యాస సామర్థ్యాలను సాధించేలా బేస్ లైన్ టెస్ట్ ఫలితాల ద్వారా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారి జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు అజయ్ కుమార్ ఉన్నారు.

# నెల్లికల్ ఎత్తిపోతల పథకం పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ జులై 01(ప్రజాజ్యోతి ప్రతినిధి):** వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని నెల్లికల్ ఎత్తిపోతల పథకం పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా, తిరుమలగిరి సాగర్ మండలం, నెల్లికల్ లో నిర్మిస్తున్న నెల్లికల్ ఎత్తిపోతల పథకం పంపు హౌస్, పైప్ లైన్ నిర్మాణ పనులను తనిఖీ చేశారు. వర్షం వల్ల పనులు ఆగిపోకుండా ముందే పూర్తి చేసే విధంగా ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు, ప్రాజెక్టు ఏజెన్సీ చర్యలు తీసుకోవాలని, అదే సమయంలో కార్మికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని పనులు పూర్తి చేయాలని కలెక్టర్ చెప్పారు. ప్రెషర్ మెయిన్ కు సంబంధించి భూసేకరణ అవార్డు పాస్ చేయడమే కాకుండా, చెల్లింపులు సైతం చేయడం జరుగుతున్నదని, ఈ పని సైతం త్వరగా పూర్తి చేయాలన్నారు .గ్రావిటీ మెయిన్ కు సంబంధించి సర్వేను వేగవంతం చేయాలన్నారు. కాగా నాగార్జునసాగర్ ప్రాజెక్టు జలాల ఆధారంగా తిరుమలగిరి సాగర్ మండలం లోని గ్రామాలు, మరికొన్ని గ్రామాలు కలిపి మొత్తం 11 గ్రామాలలో ని 24624 ఎకరాలకు సాగునీరు అందించేందుకు ఉద్దేశించి చేపట్టిన నెల్లికల్ ఎత్తిపోతల పథకం పనులు శరవేగంగా



నడుస్తున్నాయి. ఈ పనుల్లో భాగంగా పంప్ హౌస్, పైపులైన్ పనులు కొనసాగుతున్నాయి. గ్రావిటీ మెయిన్ సర్వే పనులు నడుస్తుండగా, ప్రెస్సర్ మెయిన్ కు సంబంధించి భూసేకరణ పూర్తయింది. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ప్రాజెక్టు డిప్యూటీ ఇంజనీర్ సీతారాం, అసిస్టెంట్ ఇంజనీరు రవి, పెద్దఊర తహసిల్దార్ శ్రీనివాస్, ఏజెన్సీ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశానికి అన్ని ఏర్పాట్లు పూర్తి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ జులై 01(ప్రజాజ్యోతి ప్రతినిధి):** జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్ సి, ఎస్ టి,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి, రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎంపీలు,ఎం ఎల్ సి లు, ఎమ్మెల్యేలు, ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు, అధికారులు హాజరుకానున్న ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. మంగళవారం ఆమె సమీక్ష సమావేశం నిర్వహించనున్న ఉదయాదిత్య భవన్ ను సందర్శించి డయాస్, తదితర ఏర్పాట్లను పరిశీలించారు. ముఖ్యంగా సమీక్ష సమావేశానికి ఆయా జిల్లాల వారీగా సమీక్షించే అంశాలపై నోట్స్ తయారీ, పవర్ పాయింట్ ప్రజెంటేషన్, తదితర ఏర్పాట్లలో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీక్ష సమావేశం అనంతరం మంత్రులు, ఇతర ప్రజా ప్రతినిధులు 6 కోట్ల రూపాయల వ్యయంతో టిటిడిసి వద్ద నిర్మించిన నూతన ఆర్ అండ్ బి ఎస్ ఈ కార్యాలయాన్ని ప్రారంభించనున్న దృష్ట్యా అక్కడ అవసరమైన అన్ని ఏర్పాటు చేయాలని ఆమె ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ తో కలిసి నూతన ఎస్ ఈ కార్యాలయాన్ని సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. బుధవారం (2.7.2025)



నాటి మంత్రుల కార్యక్రమంలో భాగంగా మంత్రులు ఉదయం 8 గంటలకు నల్గొండ చేరుకుంటారని, ఉదయం 10:45 నిమిషాలకు జిల్లా కలెక్టర్ కార్యాలయఆవరణంలో ఉన్న ఉదయాదిత్య భవన్ చేరుకొని అక్కడ నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలకు సంబంధించి అధికారులతో సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు. సమీక్ష అనంతరం మధ్యాహ్నం 3.30 గంటలకు టీటీడీసీ వద్ద నూతనంగా నిర్మించిన ఆర్ అండ్ బి ఎస్ ఈ కార్యాలయాన్ని ప్రారంభిస్తారని, అనంతరం సాయంత్రం 4 గంటలకు తిరిగి హైదరాబాద్ బయలుదేరి వెళ్తారని ఆమె తెలిపారు. నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ ఈ బి.వెంకటేశ్వరరావు, ఈ ఈ శ్రీధర్ రెడ్డి, డి ఈ ఫణిజా, గణేష్ కుమార్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పుణ్య, కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతిలాల్, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు

# డాక్టరేట్ పొందిన గోవర్ధన చారి ని సన్మానించిన మాజీ కౌన్సిలర్

మిర్యాలగూడ రూరల్, జులై 01,(ప్రజాజ్యోతి): సామాజిక సేవకుగాను ఇటీవల గౌరవ డాక్టరేట్ పొందిన పగిడిమర్రి గోవర్ధన చారిని మంగళవారం తాజా మాజీ కౌన్సిలర్ కొమ్మన నాగలక్ష్మి (సీతక్క) ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. గత కొన్ని సంవత్సరాలుగా గ్రామీణ వైద్యుడిగా, సామాజిక సేవకుడిగా అనేక



కార్యక్రమాలు నిర్వహించిన పగిడిమర్రి గోవర్ధన చారి కి ఏషియా వేదిక్ ఇంటర్నేషనల్ టీచర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమి వారు డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరిన్ని ప్రజాసేవలు చేస్తూ మరిన్ని సత్కారాలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాతూరి ప్రసాద్, పాతూరి శరత్ పాల్గొన్నారు.

# 100 రోజుల ప్రణాళికలో భాగంగా మున్సిపాలిటీలో అవగాహన కార్యక్రమాలు

ప్రజలకు పారిశుధ్యం పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రచారం




**ఆలేరు, జులై 01(ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కమిషనర్, డైరెక్టర్ ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ సూచన మేరకు ఆలేరు మున్సిపాలిటీలో అవగాహన కార్యక్రమాలలో భాగంగా సోమవారం రెండో రోజు పట్టణంలోని 10వ వార్డులో తడి మరియు పొడి చెత్తను వేరు చేయడం పై ప్రజలకు అవగాహన కల్పించబడింది. కొత్తగా ఇంటి నెంబర్లు వేసిన ఇండ్లకు భువన్ సర్వే నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత తోనే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని, తడి చెత్త, ఇప్పుడు చెత్తను వేరువేరుగా ఉంచి మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిశుభ్రమైన ఆహారము, కాచి వడపోసిన నీళ్లను, ప్రజలకు అవగాహన కల్పించారు. పారిశుద్ధ్యం, చెట్ల పెంపకం మరియు సీజనల్ వ్యాధుల నివారణపై వాల్ పెయింటింగ్ ద్వారా ప్రజలకు సందేశాలు ఇవ్వడం జరిగింది. 11, 12వ వార్డుల్లో వాల్ పెయింటింగ్ పనులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మేనేజర్ జగన్, వార్డు ఆఫీసర్లు, ఆర్పీలు, జవాన్లు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# నీటి సంపులో పడి బాలుడు మృతి

**కోదాడ టౌన్,జూలై 1 (ప్రజా జ్యోతి):** నీటి సంపులో పడి బాలుడు మృతి చెందిన



సంఘటన కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం లకారం గ్రామానికి చెందిన నాగేశ్వరి, గుడిబండ గ్రామం కి చెందిన గోపికి గత మూడు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. గోపి కార్పెంటర్ పనిచేస్తున్నాడు. పని నిమిత్తం మిర్యాలగూడెం వెళ్ళాడు. తల్లి నాగేశ్వరి వద్ద నిద్రిస్తున్న కుమారుడు మహదేవ్ (లక్కి) నిద్రలేచి ఆడుకుంటూ ఇంటి వెనకాల ఉన్న సంపు వద్దకు వెళ్లి దానిలో ప్రమాదవశాత్తు పడ్డాడు. నాగేశ్వరి లేచి చూసేసరికి దగ్గర లేకపోవడంతో కంగారు పడింది ఇంటి వెనకాల క వెళ్లేసరికి సంపులో పడి మృతి చెంది ఉన్నాడు. దీంతో కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు అక్కడికి చేరుకుని బాలుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాలుడు తల్లి నాగేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు.

# ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు..





వైద్య వృత్తి అత్యంత పవిత్రమైనది : డాక్టర్ లక్ష్మీ ప్రసన్న..

**నడిగూడెం, జులై 1, (ప్రజా జ్యోతి):** డాక్టర్స్ డే సందర్భంగా భారత రత్న డాక్టర్ బి సి రాయ్ గారిని స్మరిస్తూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీ ప్రసన్న మరియు ఇతర వైద్యులు నివాళులు అర్పించారు. అనంతరం కేకు కోసి పంచారు.వారు మాట్లాడుతూ వైద్య వృత్తి అత్యంత పవిత్రమైనదని, వైద్యులు గా ఉండడం అత్యంత అదృష్టం గా భావిస్తున్నట్లు, సేవ చేసే అవకాశం వచ్చినట్లు తెలిపారు.అనంతరం వైద్య వృత్తిని గురించి పలువురు మాట్లాడారు. ఆ తర్వాత ఉత్తమ సేవలు అందించిన వైద్యులకు సిబ్బంది శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గంగా, శైలజ, మహేష్, కృష్ణ మూర్తి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు ఉన్నారు..

# ఎస్సీ వర్గీకరణ ప్రకారమే కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వాలి

జులై 31 న, ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించుకోవాలి.

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద నరేష్ మాదిగ



**మిర్యాలగూడ,జులై 01,(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం తీసుకొచ్చిన ఎస్సీ వర్గీకరణ చట్టంలో పేర్కొన్న విధంగా గ్రూప్ -1, గ్రూప్ -2 , గ్రూప్ - 3 ప్రకారం కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద నరేష్ మాదిగ డిమాండ్ చేశారు. మిర్యాలగూడ మండలం కాల్వపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ సభ ఎంఎస్ఎఫ్ జిల్లా ఇన్చార్జి మోహన్ మాదిగ అధ్యక్షత జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో రాజీలేని పోరాటం చేసిఎమ్మార్పీఎస్ విజయంసాధించిందన్నారు. ఎస్సీ వర్గీకరణ అన్ని శాఖల్లో రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణ ఫలాలు మాదిగలకు దక్క కుండాకుట్రలుజరుగుతున్నాయన్నారు. ప్రస్తుతం జరుగుతున్న విద్యా, ఉద్యోగ నియామకాల్లో మాదిగలునష్టపోతున్నారన్నారు.కనుక ప్రభుత్వం ఈ విషయం మీద దృష్టి సారించి ఎస్సీ వర్గీకరణ ప్రకారం కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వాలన్నారు. ఎన్నో త్యాగాల ద్వారా సాధించుకున్న ఎస్సీ వర్గీకరణ ఫలాలను మాదిగలకు దూరం చేయాలని చూస్తే సహించబోమన్నారు. ఎస్సీ వర్గీకరణ విజయం తరువా త జరుగుతున్న ఎమ్మార్పీఎస్ 31వ, ఆవిర్భావ దినోత్సవం జూలై 7 న ఘనంగా నిర్వహించి ,జాతి పండుగగా భావించి ఎమ్మార్పీఎస్ జెండాను ఎగురవేయలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ నాయకుడు తలకొప్పుల సైదులు, జిల్లా ప్రధాన కార్యదర్శి సందాల శంబయ్య మాదిగ, జిల్లా ఉపాధ్యక్షుడు మధు , దైద రవి,మాచర్ల ప్రతాప్, బన్నితదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు పై జగదీశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను వెనుకకు తీసుకోవాలి

: కొంపల్లి అశోక్



**చిట్యాల జులై 01(ప్రజా జ్యోతి)బీ** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విమర్శించే స్థాయి సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్వర్ రెడ్డి కి లేదు అని చిట్యాల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొంపల్లి అశోక్ అన్నారు.మంగళవారం నాడు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మీరు మహా న్యూస్ కార్యాలయం పై చేసిన దాడిని భారతదేశం మొత్తం మేధావులు అన్ని రాజకీయ పార్టీ నాయకులు తప్పుడుతున్న కేవలం చంద్రబాబు నాయుడుని టార్గెట్ తెలంగాణ ధనిక రాష్ట్రం కావడానికి హైదరాబాద్ కు ఐటి తీసుకువచ్చి అభివృద్ధికి బీజం వేసింది చంద్రబాబు నాయుడు అలాంటి నాయకుని పై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం హేయమైన చర్య అని అన్నారు. ఇప్పటికైనా వ్యాఖ్యలను తీసుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై అధికారులతో వ్యాపార సంఘాల సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్



**ఆలేర్, జులై 01(ప్రజా జ్యోతి):**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయడం లక్ష్యంగా సోమవారం ఆలేరు మండల పరిషత్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తహశీల్దార్ ఆంజనేయులు, సర్కిల్ ఇన్స్పెక్టర్ (సి.ఐ.) కొండలరావు, ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్, మున్సిపాలిటీ మేనేజర్ సమక్షంలో ఈ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి మేస్త్రీల యూనియన్, ఇసుక ట్రాక్టర్ యూనియన్, స్టీల్, సిమెంట్ షాప్ యూనియన్, ఇటుక బట్టీ యజమానులు, రాయి సరఫరాదారులు హాజరయ్యారు.సమావేశంలో ఇందిరమ్మ హౌసింగ్ లబ్ధిదారులకు నిర్మాణ సామగ్రిని తక్కువ ధరకు అందించాలన్న దిశగా చర్చ జరిగింది. ఈ మేరకు అధికారుల విజ్ఞప్తికి వ్యాపారులు, మేస్త్రీలు సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత కలిగిన ఈ హౌసింగ్ ప్రాజెక్టును వేగవంతంగా పూర్తి చేసేందుకు అందరూ కలసి పని చేయాలన్న సంకల్పాన్ని వ్యక్తం చేశారు.

## మాజీ ఎంపీపీ తోకల వెంకన్నకు బిగ్ షాక్

నాకు నోటీసులు ఇవ్వకుండానే సొంత భవనాన్ని ఎలా కూల్చివేస్తారు



**చండూరు జులై 1 (ప్రజా జ్యోతి)** చండూరు మున్సిపాలిటీలో రోడ్డు విస్తరణలో భాగంగా నిర్మిస్తున్న రోడ్డు పూర్తిగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్నారని చండూరు మాజీ ఎంపీపీ తోకల వెంకన్న ఆరోపించారు. ఒకవైపు 40 ఫీట్లకు అధికారులు నిర్ణయించగా తాను 43 ఫీట్ల దూరంలో భవనాన్ని నిర్మించగా, అయినప్పటికీ అధికారులు నోటీసులు ఇవ్వకుండా మంగళవారం తన భవనాన్ని కూల్చివేయడం ఏమిటని అన్నారు. బస్టాండ్ దగ్గర ఒక విధంగా ఇక్కడ మరో విధంగా అంగడిపేట రోడ్డులో ఇంకో విధంగా వారి ఇష్టారీతిగా విస్తరణ పనులు చేస్తున్నారని అన్నారు. రోడ్డు మొత్తం ఒకేలాగా నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీ నాయకులకు ఒక్కొక్కరు ఒక్కొక్క విధంగా కమిషన్లు ఇస్తే అక్కడ తక్కువ వెడల్పులో రోడ్డు నిర్మిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. భవిష్యత్తులో దీనికి తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. నాకు జరిగిన అన్యాయాన్ని ప్రజలు గమనిస్తున్నారని న్యాయం కోసం కోర్టును ఆశ్రయించినట్లు ఆయన పేర్కొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనలో యువత చేతిలో ఉంది

గంజాయి రహిత నల్గొండ జిల్లా గా తీర్చిదిద్దేందుకు విద్యార్థులు, తల్లిదండ్రులు, యువత,కృషి చేయ్యలి

మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్తు నాశనమవుతుంది

నల్గొండ డిఎస్పి శివరాం రెడ్డి



**నల్గొండ జులై 01 (ప్రజా జ్యోతి)** "ఒరేయ్ సంజయ్ బంజేయ్ రా గంజాయి" అనే షార్ట్ ఫిలిం ను అభినందించిన పోలీసు అధికారులు. నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఎస్పీ శరత్ చంద్ర పవర్ సారథ్యంలో మాదకద్రవ్యాల నిర్మూలన కోసం పోలీసు శాఖ విస్తృతంగా, విరాటమైన కార్యాచరణను కొనసాగిస్తోంది.గంజాయి రహిత నల్గొండ జిల్లా గా తీర్చిదిద్దేందుకు విద్యార్థులు, తల్లిదండ్రులు, యువత, మరియు ప్రజలలో మన్నించదగిన చైతన్యాన్ని తీసుకువస్తున్నామంటే, దానికి కారణం .నల్గొండ పోలీసు విభాగం చూపిస్తున్న కట్టుదిట్టమైన కృషి అని పలువురు ప్రశంసిస్తున్నారు. నల్లగొండ పోలీసులు తమ సామాజిక బాధ్యతను కళ, అవగాహన, చట్టపరమైన చర్యలతో కలిపి తీసుకెళ్తున్న విధానం, రాష్ట్రవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తోంది. అదే విధంగా మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్తు నాశనమవుతుందని హెచ్చరిస్తూ, అవగాహన సృష్టించేందుకు నల్లమల రాగం బృందం రూపొందించిన "ఒరేయ్ సంజయ్ బంజేయ్ రా గంజాయి' అనే పాట రూపంలోని షార్ట్ ఫిలిం సర్వత్రా ప్రశంసలు అందుకుంటోంది. ఈ సృజనాత్మక ప్రయత్నాన్ని నల్గొండ డిఎస్పి శివరాం రెడ్డి స్వయంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇలాంటి పాటల ద్వారా యువతలో చైతన్యం పెంచటం మాదకద్రవ్యాల నిర్మూలనలో కీలకంగా నిలుస్తుంది. నల్లమల రాగం బృందానికి నా శుభాకాంక్షలు అని చెప్పారు. అదే విధంగా,నల్గొండ వన్ టౌన్ సిఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ..సమాజంలో మార్పు తెచ్చే శక్తి యువత చేతిలో ఉంది. ఇటువంటి చైతన్యదాయక కార్యక్రమాలలో యువత ముందుంటేనే ఒక మత్తు రహిత భవిష్యత్తు సాధ్యమవుతుంది,అని అభిప్రాయపడ్డారు. ఇలాంటి కళాత్మక విన్యాసాలు మానవ విలువలను చాటడమే కాకుండా, యువతను మేల్కొలిపే శక్తిగా మారతాయి. నల్లగొండ యువత ఈ ప్రయోగంతో సమాజానికి ఒక గొప్ప సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ మహేష్ డైరెక్టర్ శివరాం, లింగస్వామి బ్లైండ్ సింగర్ మాల శ్రీ , అనిత ,కొంగరి రమేష్, రాము, కురుమయ్య ,యాదయ్య, తిరుపతయ్య ,జంగయ్య ,కోటేష్ అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు రాజు, రాము, సంకటి వీరేశం, యోగి సేవా భారతి సభ్యులు శిరీష్ కుమార్ భీమనపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మాస్ లీడర్ మా ఎమ్మెల్యే...నినదించిన డాక్టర్లు...!

డాక్టర్స్ డే సందర్భంగా ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ కు సన్మానం




**మిర్యాలగూడ, జులై 01,(ప్రజాజ్యోతి):**మా ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ పక్కా మాస్ లీడర్.... మా బాధలు, ఇబ్బందులు తెలుసుకునేందుకు ఎన్నడూ లేని విధంగా వైద్యులు, సిబ్బంది తో ఇంత పెద్ద సమావేశం నిర్వహించాడు అంటూ డాక్టర్లు నిన్నదించారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రి లో నిర్వహించిన వేడుకల సందర్భంగా డాక్టర్లు స్థానిక ఎమ్మెల్యేను కొనియాడారు. కొందరి ప్రవర్తన వలన వైద్యం చేసేందుకు అనేక మంది డాక్టర్లు ఇబ్బంది పడుతున్నారని,ఏళ్ళ తరబడి తమ సమస్యలు చెప్పుకునేందుకు ఒక వేదిక లేదని కానీ ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఇంత పెద్ద వేదికను ఏర్పాటు చేసి తమ సమస్యలు విని అండగా సామాజిక సేవకుడిగా గుర్తింపు పొంది, ప్రజల ఆదరణతో అత్యధిక మెజార్టీతో గెలుపొంది నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా దూసుకుపోతున్న ఎమ్మెల్యేకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ లు కేసా రవి, గీత వాణి,ఐ ఎం ఏ అధ్యక్షుడు సతీష్ కుమార్, డాక్టర్ రాజు,ముప్పా రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో అత్యంత పవిత్రమైన, కీలకమైన వృత్తి వైద్య వృత్తి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ జులై 01(ప్రజాజ్యోతి ప్రతినిధి):** సమాజంలో అత్యంత పవిత్రమైన, కీలకమైన వృత్తి వైద్య వృత్తి అని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఆపద సమయంలో ప్రజలందరికీ ఆపద్బాంధవుడిలా కనిపించే వైద్యులను ప్రజలు ఎంతగానో గౌరవిస్తారని, ఆరోగ్యమే మహా భాగ్యమని మనిషికి ఎంత సంపద ఉన్నా దాన్ని అనుభవించే ఆరోగ్యం లేకపోతే అదంతా వృధా అని, అనారోగ్యంతో బాధపడే వారిని ప్రమాద స్థితి నుంచి కాపాడే శక్తి కేవలం వైద్యునికే ఉందని అన్నారు. డాక్టర్ వృత్తిని ఇతర వృత్తులతో పోల్చుకోలేమని తెలిపారు. జాతీయ డాక్టర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఆమె తన క్యాంపు కార్యాలయంలో ఉత్తమ సేవలందించిన డాక్టర్లను శాలువా జ్ఞాపికలతో సన్మానించారు. డాక్టర్లు సమాజానికి ఎంతో విలువైన సేవలు అందిస్తారని, మానవతా దృక్పథంతో చేసే పవిత్రమైన వృత్తి లో డాక్టర్లు ఉండడం వారి అదృష్టమని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న డాక్టర్లు మంచి సేవలు అందిస్తున్నారని కితాబునిచ్చారు. ఈ సేవలను ఇలాగే కొనసాగించడమే కాకుండా, మానవత్వాన్ని స్పృశించే విధంగా సేవలందించాలని కోరారు. భవిష్యత్తులో జిల్లా ప్రజలకు ఇంకా మంచి వైద్య సేవలు అందించి అందరి మన్ననలను పొందాల్సిందిగా ఆమె కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ డాక్టర్ మాతృ నాయక్, డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ఇతర డాక్టర్లు ఉన్నారు.

## ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ,కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి : బాణాల అబ్రహం



**అనంతగిరి జూలై 01(ప్రజాజ్యోతి):** జులై ఏడో తారీఖున ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణలు , గ్రామ గ్రామాన పండుగ వాతావరణంలో జరుపుకోవాలని , తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి బాణాల అబ్రహం పిలుపునిచ్చారు ఆయన మంగళవారం అనంతగిరి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య, ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతా బాబు ఆదేశాల మేరకు మాదిగ జాతి ఆకాంక్ష అయిన ఏబిసి వర్గీకరణ కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం చట్టం చేసి వర్గీకరణ అమలు చేయుటకు కమిటీ చైర్మన్గా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , వర్గీకరణ కమిటీ సభ్యులకు , శాసనసభ్యులకు మరియు స్థానిక శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు . కాంగ్రెస్ ప్రభుత్వానికి మాదిగలు రుణపడి ఉంటారని , మాదిగలు ఆర్థికంగా వెనకబాటుకు గురయ్యారని , ప్రభుత్వంలో నామినేటెడ్ పదవులు మరియు సంక్షేమ పథకాలు వర్తింప జేయాలని అన్నారు . ఈ యొక్క కార్యక్రమంలో అనంతగిరి మండల అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనివాస్ , ఎన్ ఎల్లయ్య, మాదస్ రాంబాబు , నకరికంటి రాంబాబు , కొత్తపల్లి ప్రభాకర్ , కొత్తపల్లి దావీదు , కొండ్రు రాంబాబు , మారేపల్లి చార్లీసు , కొండ్రు జానీ తదితరులు పాల్గొన్నారు

## వైద్యులు కనిపించే దేవుళ్లు

ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం



**గరిడేపల్లి,జూలై 01(ప్రజా జ్యోతి):** ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవాన్ని సూర్యాపేట జిల్లా గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ వి. నరేష్, ఆయుర్వేదిక్ డాక్టర్ అనిత లను సిబ్బంది ఘనంగా సన్మానించారు.అనంతరం కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యులు కనిపించే దేవుళ్ళని వారిని సన్మానించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారికి ఆరోగ్య సేవలో అంకితభావంతో సేవలు నిర్వర్తించాలన్నారు.వైద్యుడు, రోగి మధ్య సంబంధం మెరుగుపడాలన్నారు.అప్పుడే మనకు సరైన గుర్తింపు లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పి. హెచ్.ఎన్ శారద, సూపర్వైజర్ స్ .అంజయ్య,వెంకటరమణ సీనియర్ అసిస్టెంట్ కలీం,ఎం ఎల్ హెచ్ పి లు,అశోక్,సాయి, స్టాఫ్ నర్స్ యశోద,ఎల్ టి ఉపేందర్ ఫార్మసిస్ట్ కృష్ణ,హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్,ఎఎన్ఎం లు సరస్వతి,కవిత,అరుణ, అంజలి,సైదమ్మ రాజకుమారి, విజయ,రేణుక,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మానవ హక్కులకు భంగం కలిగినప్పుడు కమిషన్ కు ఫిర్యాదు చేయవచ్చు

**రెండున్నర నెలల్లో 1500 కేసులను పరిశీలించాం**

**రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ జస్టిస్ షమీం అక్తర్**



**నల్గొండ జులై 01(ప్రజా జ్యోతి)** గడచిన రెండున్నర నెలల్లో రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ 1500 కేసులను పరిశీలించి ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ జస్టిస్ షమీం అక్తర్ తెలిపారు. మంగళవారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలోని రోడ్లు, భవనాల అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. మానవ హక్కులకు భంగం కలిగినప్పుడు వచ్చిన ఫిర్యాదులను మానవ హక్కుల కమిషన్ వాటిని పరిశీలించి చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ 2025 ఏప్రిల్ 17న చార్జి తీసుకున్నను,అలాగే తనతో పాటు, మరో ఇద్దరు సభ్యులు కమిషన్లో ఉన్నారని, రాష్ట్రంలో ఎక్కడైనా మానవ హక్కులు ఉల్లంఘన జరిగినప్పుడు ఆన్లైన్ ద్వారా లేదా రాతపూర్వకంగా దరఖాస్తు ఇస్తే వాటిని పరిశీలించి వాటిపై పూర్తి విచారణ చేసిన తర్వాత చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విచారణ అనంతరం అవసరమైతే ప్రభుత్వానికి సిఫారసు చేయడం జరుగుతుందని తెలిపారు. వర్కర్స్ కు జీతాలు చెల్లించకపోవడం, వారి హక్కులకు, స్వేచ్ఛకు, సమానత్వానికి ఆటంకం కలిగడం, ఇలాంటివన్నీ మానవ హక్కుల ఉల్లంఘన కిందికి వస్తాయని, వీటిపై ఫిర్యాదులు వచ్చినప్పుడు స్పందించడం జరుగుతుందన్నారు. కమిషన్ ఛార్జ్ తీసుకున్న సమయంలో 11,500 కేసులు పెండింగ్ లో ఉన్నాయని, గడచిన రెండున్నర నెలల కాలంలో 1500 కేసులను పరిశీలించి ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు. కొన్ని సుమోటో కేసులు సైతం తీసుకోవడం జరుగుతుందని, అలాగే బాధితుల తరపున ఇచ్చే దరఖాస్తులను సైతం కమీషన్ స్వీకరిస్తుందన్నారు. ముఖ్యంగా విద్య,వైద్య తదితర సంస్థలను సందర్శించి సరైన విధంగా అమలవుతున్నది, లేనిది పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. మానవ హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మానవ హక్కుల కమిషన్ చర్యలు తీసుకుంటుందని, ప్రతి ఒక్కరికి మంచి విద్య, వైద్యం, సమానత్వం అందాల్సిన బాధ్యత రాజ్యాంగ ప్రకారం ఉందని ఆయన తెలిపారు.

# అఖిల భారత సమ్మె ను విజయవంతం చేయండి.

**సిఐటియు జిల్లా అధ్యక్షులు : ఎం.రాంబాబు**





**మోతె జూలై 1( ప్రజాజ్యోతి ):** నాలుగు లేబర్ కోడ్ ల రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ పరిశ్రమల రక్షణకై దేశ వ్యాప్తంగా జూలై 9న జరిగే అఖిల భారత సమ్మె విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు అన్నారు. మంగళవారం మోతే మండల కేంద్రంలోని స్వస్తిక్ ఫంక్షన్ హాల్ లో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు ) మండల రెండవ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సంఘటిత, అసంఘటిత కార్మిక వర్గం 50 కోట్లపైగా ఉన్నారని,వీరికి ఉన్నటువంటి హక్కులను మోడీ ప్రభుత్వం కాలరాస్తున్నారని అన్నారు. కార్మిక చట్టాల రద్దు, ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ. కనీస వేతనాల పెంపు. ఉద్యోగ భద్రత. ఉపాధి హక్కుల సాధనకై దేశ రక్షణకై సార్వత్రిక సమ్మె జరుగుతుందని అన్నారు. 8.గంటల పని దినాన్ని పరిరక్షించాలని, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, స్కీం కార్మికులకు కనీస వేతనం 26.000/- ఇవ్వాలని తదితర చట్టబద్ధ హక్కులు అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ దీనితో కార్మికులు సంక్షేమ పథకాలు కోల్పోవలసిన పరిస్థితి అనేక కోర్రీలు పెడుతుందని, ఇది కార్మిక వర్గానికి తీవ్రనష్టకరమైందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కార్మిక సంక్షేమ పథకాలను మెరుగుపరచాలని, గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు.భవన నిర్మాణ కార్మికులు జులై 9న జరిగే సమ్మెలో పాల్గొనీ విజయవంతం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన మండల కమిటీ ఎన్నిక మండల అధ్యక్షులుగా కొత్తపల్లి కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా ఒగ్గ సైదులు, ఉపాధ్యక్షులుగా దైద నవీన్, కోశాధికారిగా కట్ల రమేష్, సహాయ కార్యదర్శిగా దామల్ల సతీష్, మండల గౌరవ అధ్యక్షులుగా నార్ల రంగయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభకు అధ్యక్ష వర్గంగా సిఐటియు మండల అధ్యక్షులు ఒగ్గ సైదులు, కార్మికురాలు మంజుల వ్యవహరించిన ఈ మహాసభలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి లకావత్ బాలాజీ నాయక్, సిఐటియు మండల కన్వీనర్ దోసపాటి శ్రీనివాస్, మండల గౌరవ అధ్యక్షులు రంగయ్య షేక్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# త్రిశక్తి ఆలయంలో ఆషాడ మాసం అమ్మవారికి బోనాలు

**కోరుట్ల :** కోరుట్ల పట్టణంలో గణేశ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో త్రిశక్తి ఆలయంలో ఆషాడ మాసం సందర్భంగా అమ్మవారికి అంగరంగ వైభవంగా బోనాలు సమర్పించారు. ఉదయం అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. డప్పు చప్పులతో అంగరంగ వైభవంగా మహిళలు బోనాల తో ఊరేగించి అమ్మవారికి బోనాల నైవేద్యం సమర్పించా రు. అమ్మవారి సన్నిధిలో ప్రతి రోజు భక్తులు తరలివచ్చి తమ కోర్కెలు తీర్చాలని మొక్కులు చెల్లించుకుంటున్నారు. భక్తుల కోరికలు తీర్చిన అమ్మవారికి భక్తితో నైవేద్యంగా బోనం సమర్పించుకుంటున్నారు.పాడి పంటలు సమృద్ధిగా పండాలని ప్రజలు సుఖశాంతు లతో ఉండాలని అందరి పట్ల అమ్మవారి దయ చూపాలని భక్తులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గ మండలి గౌరవ అధ్యక్షులు కట్ట నారాయణ,అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి గజ్జెల శంకర్, కోశాధికారి అడువాల ప్రభాకర్, కార్యవర్గ సభ్యులు గాజుల రమేష్, లక్కంపల్లి విజయ్, నవీన్, కార్యకర్తలు కటుకం గంగారాం, చింతకింది సత్యనారాయణ, కార్తీక్, ప్రవీణ్, రాము, కళ్యాణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక ఉద్యమ నేత డాక్టర్ జాడి రాజు ను సన్మానించిన మాలమహానాడు నాయకులు



**మిర్యాలగూడ, జులై 01,(ప్రజాజ్యోతి):** పట్టణానికి చెందిన ప్రముఖ సామాజిక ఉద్యమ నేత డాక్టర్ జాడి రాజును డాక్టర్స్ డే సందర్భంగా మంగళవారం మాల మహానాడునాయకు లు ఘనంగా సత్కరించా రు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి,మాల మహానాడు నల్గొండ జిల్లా అధ్యక్షుడు బొప్పని నగేష్, షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షుడు మాడుగుల శ్రీనివాస్, మాల మానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాళ్లపల్లి విజయ్, మాల మానాడు జిల్లా నాయకుడు పేరం దివాకర్, నియోజకవర్గ నాయకుడు నాగటి గిరి, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాల సాగులో మెళకువలపై వీడియో కాన్ఫరెన్స్..



**నడిగూడెం, జులై 01 ,ప్రజా జ్యోతి:** నడిగూడెం మండలం సిరిపురం క్లస్టర్ రైతు వేదిక నందు మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు ఖరీఫ్ లో చిరు ధాన్యాల సాగుబడి మెళకువలు, పశు పోషణ-సంరక్షణ, కొబ్బరి తోటల పెంపకంపై రైతులకు అవగాహన కల్పించారు. అనుభవజ్ఞులైన రైతులు తమ అనుభవాలను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ కె.రేణుక,రైతులు పాల్గొన్నారు.

# ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పార్టీ కమ్యూనిస్టు పార్టీనే

**సోషలిజం అధికారం ఉన్న దేశాలలోనే ప్రశాంత వాతావరణం**

**దేశాల మధ్య యుద్ధాలు ధ్వంసం అవుతున్న ప్రజా సంపద**

**మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి**




**గరిడేపల్లి,జూలై 01(ప్రజా జ్యోతి):**ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పార్టీ కమ్యూనిస్టు పార్టీనే అని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు.హుజూర్నగర్ నియోజకవర్గంలోని చింతలపాలెం మేళ్లచెరువు, గరిడేపల్లి,హుజూర్నగర్ మండలాల కమ్యూనిస్టు పార్టీ నాయకులు కార్యకర్తలకు ఒకరోజు రాజకీయ శిక్షణ తరగతులను మంగళవారం గరిడేపల్లి లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో యుద్ధ వాతావరణం నెలకొన్నదని అశాంతి, ఆందోళనలు,అలజడులు మొదలై వేల సంఖ్యల్లో యుద్ధంలో ప్రజలు చనిపోతు న్నారని,పెద్ద ఎత్తున ఆస్తులు కూడా ధ్వంసం కావడం జరుగుతుందనీ అన్నారు. ఇదంతా ప్రపంచం మీద ఆధిపత్యం చలాయించి సంపద మొత్తం కొల్లగొట్టి కొన్ని దేశాలు అనుభవించడం కోసమే యుద్ధాలు నడుస్తున్నాయన్నారు. యుద్ధాలు నడుస్తున్న దేశాలలో ప్రజలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రన్నారు.డబ్బున్నటువంటి ధనిక దేశాల్లో మాత్రమే యుద్ధాలు జరుగుతున్నాయని సోషలిజం అధికారులంలో ఉన్న దేశాల్లో మాత్రమే ప్రశాంత వాతావరణం ఉందని అన్నారు.దేశంలో ఉన్న మోడీ రైతు,కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలతో దేశ రాష్ట్ర ప్రజల పరిస్థితి ఆగమ్య గోచరంగా తయారైందన్నారు.మోడీ పాలనలో రైతు వ్యతిరేక చట్టాలను తీసుకురాగా దానిపై జరిగిన రైతు ఉద్యమంలో 900 మంది రైతులు ప్రాణాలు పోగొట్టుకున్నారని దీంతో వెనక్కు తగ్గి రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకున్నదని ఆయన గుర్తు చేశారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వల్ల ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు.ప్రజా వ్యతిరేక విధానాలపై కమ్యూనిస్టు పార్టీ అను నిత్యం ప్రజల పక్షాన పోరాడుతుందన్నారు.మీ జెండాలు ఇక్కడ తప్ప ఎక్కడ కనిపించవు ఎర్ర జెండాలు ప్రపంచ నలుమూలల కనిపిస్తాయి అని అన్నారు. ప్రపంచంలో ఎర్ర జెండా అధికారంలో ఉన్న దేశంలో అభివృద్ధి పదంలో నడుస్తున్నాయి తప్ప వేరే దేశాలలో అభివృద్ధి జరగటం లేదనీ అక్కడ దోపిడీకి అన్యాయనికి గురవుతున్నా రని అన్నారు.మాకు ఓట్లు సీట్లు రాకున్నా మేము ప్రజల వద్దనే వస్తున్నాయని,అమెరికాకు దగ్గర ఉన్న దేశాలలో వామపక్ష నాయకులు వెలుస్తున్నారని తెలిపారు. శ్రీలంక,నేపాల్ దేశాలలో కమ్యూనిస్ట్ పార్టీలు గెలుస్తున్నాయని అన్నారు. కమ్యూనిస్ట్ పార్టీకి ఓటు వేయని వాడు సిగ్గు పడాలనీ నిత్యం ప్రజల్లో ఉండి ప్రజా సమస్యల పైన పోరాటం చేసేవాళ్ళం మేము మాకు ఓట్లు సీట్లు వచ్చిన రాకపోయినా ప్రజల్లో ఉండే వాళ్ళం అన్నారు.సుత్తి కొడవలి తప్ప వేరే దాని మీద ఓటు వేయని వాళ్ళు ఈ రోజు డబ్బుకి ప్రలోభ్బి ఓటు వేరే పార్టీలకు వేస్తున్నారన్నారు. మన కమ్యూనిస్టులు మనకు ఓటు వేస్తే హుజూర్ నగర్, మిర్యాలగూడ నియోజకవర్గాల్లో ఓడిపోయే వాళ్ళం కాదనీ మన వాళ్లు కూడా తప్పు చేస్తున్నారన్నా రు.ఎప్పటికైనా ఏనాటికైనా కమ్యూనిస్ట్ పార్టీనే విజయం సాధిస్తుందని సమ సమాజం దీని తోటే వస్తుందన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల పోటీకి మనం సిద్ధంగా ఉండాలన్నారు.జూలై 09 న దేశవ్యాప్తంగా సమ్మెను పెద్ద ఎత్తున జరుపుతాం అన్నారు. ఒక ఎర్ర జెండా కార్యకర్తలుగా సమాజాన్ని మేలుకొలపాలసిన బాధ్యత ఎర్ర జెండాపై ఉందన్నారు.కమ్యూనిస్ట్ పార్టీ లో సభ్యులుగా పనిచేస్తునందుకు గర్వపడాలి అన్నారు.హుజూర్ నగర్ నియోజకవర్గలో బలమైన పార్టీ గా పనిచేసి ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వాలు మారుతున్న పేద ప్రజలకు మాత్రం న్యాయం జరగటం లేదనీ విపరీతంగా పెరిగిన ధరలు,ప్రజలపై మోపుతున్న పన్నుల భారాలు తప్ప పేద ప్రజలను బాగు చేసిన దాఖలాలు ఎక్కడా కనిపించడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి,సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నగరపు పాండు,ములకలపల్లి రాములు,జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్ రెడ్డి,ఎస్ కే యాకూబ్,బ్రహ్మం,సైదులు, మండల కమిటీ సభ్యులు తుమ్మల సైదయ్య,యానాల సోమయ్య,బోయిళ్ల అర్జున్ దోసపాటి బిక్షం,బి.శ్రీనివాస్, వీర రాఘవులు,నందిపాటి మట్టయ్య,సుధాకర్,అంబటి బిక్షం,మండవ సైదులు, వెంకటేశ్వర్లు,శీను,రాచముల రామస్వామి,వెంకయ్య,శీను, వీరస్వామి,వివిధ మండల కార్యదర్శిలు గ్రామ శాఖలు నాయకులు తదిరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్**

**జగిత్యాల:** కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్ ఆన్నారు.కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సేవల విభాగం మరియు కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జూలై 1 నుండి సెప్టెంబర్ 30 వరకు కేంద్ర ప్రభుత్వ సామాజిక భద్రత భీమా పథకాలైన ప్రధాన మంత్రి జీవనజ్యోతి భీమా యోజన, ప్రధాన మంత్రి సురక్షా భీమా యోజన మరియు అటల్ పెన్షన్ యోజన అర్హులైన వారందరికీ నమోదు కొరకు దేశ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో వివిధ బ్యాంకు శాఖల ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం ప్రారంభోత్సవ కార్యక్రమం తెలంగాణ గ్రామీణ బ్యాంక్, అల్లీపూర్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక భద్రత భీమా పథకాలపై అవగాహన కల్పించి నమోదు చేసేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని తెలిపారు. జిల్లా పరిధిలోని అన్ని బ్యాంకులు ప్రణాళికను అనుసరించి కార్యక్రమాలు నిర్వహించాలని నమోదులో జిల్లాను అగ్రగామిగా నిలపాలని కోరారు.అర్హులైన ప్రతి ఒక్కరూ భీమా కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎఫ్ఎల్సీ మధు సూదన్, టిజీబి అల్లీపూర్ శాఖ అధికారులు సురేష్, శ్రీధర్,సిఫెల్ కౌన్సిలర్లు నాగేంద్ర ప్రసాద్, నవీన్ కుమార్, మహేష్, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## వైద్యుల పరిరక్షణ బాధ్యత ప్రజలదే.

**-మాతా శిశు కేంద్ర సూపరింటెండెంట్ సుమన్ రావు**

**సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో జాతీయ వైద్య దినోత్సవం వేడుకలు.**

**జగిత్యాల :** వైద్యుల పరిరక్షణ బాధ్యత ప్రజలదేనని,ప్రాణాలు పణంగా పెట్టి రోగులకు సేవలంధిస్తున్నామని మాతా శిశు కేంద్ర జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ సుమన్ మోహన్ రావు అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని మాతా శిశు కేంద్ర సూపర్ స్పెషాలిటీ ప్రభుత్వ ఆస్పత్రిలో తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ,ఆర్.ఎం.పి.,పి.ఎం.పి.శాఖ ల ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విశిష్ట సేవలు అందిస్తున్న మాతా శిశు కేంద్ర,మెడికల్ కాలేజీ,ఐ.ఎం.ఎ.అసోసియేషన్ డాక్టర్లను సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,ఆర్.ఎం.పి.రాష్ట్ర అధ్యక్షుడు రాజా గోపాల్ చారి లు ఘనంగా సన్మానించారు. మాతా శిశు సూపరెండేంట్ సుమన్ మోహన్ రావు, ఆర్.ఎం.వో.లు డాక్టర్లు గీతిక,శ్రీపతి,విజయా రెడ్డి,నరేష్, మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సునీల్,ప్రొఫెసర్లు రఘు,ప్రవీణ్, అర్చన,శిల్ప, ప్రదీప్,స్రవంతి, సింధూజ, లను,ఐ.ఎం.ఏ.అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ జి.హేమంత్,ప్రధాన కార్యదర్శి ఎశ్రీనివాస్ రెడ్డి,సంతోష్ రెడ్డి,ట్రెజరర్ సుధీర్,దంత వైద్యుడు డాక్టర్ హరి విక్రమ్ లను పట్టు శాలువాలతో,విశిష్ట సేవా పురస్కారాల్తో సన్మానించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్లు ప్రత్యక్ష దేవుళ్ళని,తెలంగాణను ఆరోగ్య తెలంగాణ మార్చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ చేపట్టడం హర్షణీయమన్నారు.మాతా శిశు కేంద్రం,ప్రభుత్వ ప్రాంతీయ వైద్య శాలల్లో, ప్రైవేట్ ఆసుపత్రుల్లో ,ఐఎం.ఎ.ఆధ్వర్యంలో డాక్టర్లు అందిస్తున్న సేవలను కొనియాడారు.జగిత్యాల జిల్లా మెడికల్. హబ్ గా మారడంతో జిల్లా ప్రజలకి ప్రభుత్వం తరపున ఆరోగ్యశ్రీ కింద ఉచిత డయాలసిస్ సేవలు , 60 రకాల ఆరోగ్య పరీక్షలు ఉచితంగా అందజేస్తున్నారని డాక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,ఆర్.ఎం.పి. అధ్యక్షుడు జి.రాజ్ గోపాల్ చారి,సీనియర్ సిటీజేన్స్ ఉపాధ్యక్షుడు పి.హన్మంత రెడ్డి,ఆర్గనైజింగ్ కార్యదర్శి కే.సత్యనారాయణ,సంయుక్తకార్యదర్శి దిండిగాల విఠల్, మాతా శిశు కేంద్ర,డాక్టర్లు,మెడికల్ కాలేజీ ప్రొఫెసర్లు,నర్సింగ్ సిబ్బంది, వైద్య సిబ్బంది,సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## దేశానికి పోటెత్తిన డాలర్లు

**ముంబై :** దేశాల్లో స్థిరపడిన భారతీయులు తమ కష్టార్జితాన్ని దేశానికి పంపడంలో సరికొత్త రికార్డు సృష్టించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారతదేశానికి అందిన విదేశీ చెల్లింపులు (రెమిటెన్స్‌లు) ఏకంగా 135.46 బిలియన్ డాలర్లకు చేరాయి. గతేడాదితో పోలిస్తే ఇది 14 శాతం అధికమని ఆర్‌బీఐ విడుదల చేసిన గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. విదేశాల నుంచి సొమ్మును స్వీకరించడంలో భారత్ ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలిచింది. ప్రపంచ బ్యాంకు ఆర్థికవేత్తలు రూపొందించిన నివేదిక ప్రకారం, 2024 క్యాలెండర్ ఇయర్‌లో భారత్‌కు 129.4 బిలియన్ డాలర్ల చెల్లింపులు అందాయి. ఈ జాబితాలో 68 బిలియన్ డాలర్లతో మెక్సికో రెండో స్థానంలో, 48 బిలియన్ డాలర్లతో చైనా మూడో స్థానంలో ఉన్నాయి. ఫిలిప్పీన్స్ (40 బిలియన్ డాలర్లు), పాకిస్థాన్ (33 బిలియన్ డాలర్లు) ఆ తర్వాతి స్థానాల్లో నిలిచాయి. 2023లో కేవలం 1.2 శాతంగా ఉన్న రెమిటెన్స్‌ల వృద్ధి రేటు 2024లో ఏకంగా 5.8 శాతానికి పెరగడం గమనార్హం.

ఈ భారీ పెరుగుదలకు అనేక అంశాలు దోహదం చేశాయి. ముఖ్యంగా కరోనా మహమ్మారి తర్వాత అమెరికా సహా ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో-ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ (ఓఈసీడీ) దేశాల్లో ఉద్యోగ మార్కెట్లు తిరిగి పుంజుకోవడం ప్రధాన కారణంగా నిలిచింది. ముఖ్యంగా అమెరికాలో విదేశీ ఉద్యోగుల నియామకాలు కరోనాకు ముందున్న స్థాయి కంటే 11 శాతం పెరిగాయి. దీనికి తోడు విదేశాలకు వలస వెళ్లే భారతీయుల సంఖ్య కూడా